SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODDHARAKA K. NAGESWARA RAO సంపుటం 56 సంచిక 30

విజయవాడ, బుధవారం 30 - 4 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

రు 1½ లక్షల విలువగల సాగుభూమిపై సంపదపన్ను మినహాయింపు

పవర్‌పంప్ సెట్లపై ఎక్సైజ్ సుంకం విరమణ: ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదిస్తూ మొరార్జీ వెల్లడి

ఎరువులపై సుంకం రద్దుకు నిరాకరణ: పోస్టల్ రిజిస్ట్రేషన్ ఛార్జి 5 పైసలు పెంపు

ఎక్సైజ్ సుంకాలలో మొత్తం రు 5 కోట్లకు పైగా రాయితీలు

వార్తా పత్రికల పోస్టల్ ఛార్జీలు తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :

వ్యవసాయ సంపదపై విధించ దలచిన ఎస్టేటు ఒకటిన్నర లక్షల రూపాయల విలువచేసే సాగుభూమికి వర్తించకుండా, మినహాయించడం జరుగుతుందని ఆర్థిక ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో ఫైనాన్సు బిల్లును ప్రతిపాదిస్తూ ప్రకటించారు.

పవర్‌తో నడిచే పంపు సెట్లపై విధించ దలచిన ఎక్సైజ్ సుంకాన్ని విరమిస్తున్నట్లు కూడ శ్రీ దేశాయ్ ప్రకటించారు.

ఎరువులపై విధించ దలచిన పది శాతం ఎక్సైజ్ సుంకంలో శ్రీ మొరార్జీ ఎలాంటి మార్పును చేయ లేదు.

వ్యక్తిగతంగా రైతులకు ఒకటిన్నర లక్షల రూపాయల విలువగల సాగుభూమిని సంపద పన్నునుంచి మినహాయిస్తున్నట్లు శ్రీ మొరార్జీ తెలిపారు.

అవిభక్త హిందూ కుటుంబాల విషయంలో రెండున్నర లక్షల రూపాయల విలువగల సాగుభూమిపై ... ఉండదు.

... అన్న నిర్ణయానికి వచ్చామని తెలిపారు.

ఎరువులపై విధించదలచిన పదిశాతం ఎక్సైజ్ సుంకంలో ఎలాంటి మార్పు చేయడానికి శ్రీ మొరార్జీ అంగీకరించలేదు.

నగరాలలో లక్ష రూపాయలు, అంతకు పైబడిన విలువగల నివాస గృహాలు కలవారికి రు 30 వేల ...

... సుంకం 8, 5, 3 పైసలకు తగ్గించబడుతుంది.

సాలీనా రు. 50 వేల విలువగల పండ్లనుండి తయారుచేసే పదార్థాలను సుంకం నుంచి మినహాయించడం జరుగుతుంది. అందువల్ల పండ్లనుండి పదార్థాలను తయారు చేసే చిన్న కుటీర పరిశ్రమలకు మాత్రమే గాక పెద్ద పరిశ్రమలకు కూడ కొంత సదుపాయం లభిస్తుంది.

ప్రధానమంత్రి హైద్రాబాద్ యాత్ర రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

తెలంగాణా పరిస్థితిని పరిశీలించడంకోసం మే 1న జరుపవలసివున్న తన హైదరాబాద్ పర్యటనను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిరవధికంగా వాయిదా వేసుకొన్నారు.

మే నెల తర్వాత రాక

హైదరాబాద్, ఏప్రిల్ 29: ...

తెలంగాణాలో అసలు పరిస్థితి

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ...

(మిగతా 4వ కాలంలో)



నాగేశ్వరరావు పంతులు 102 వ జయంతి సందర్భంగా 1969 మే 1న జారీచేయబడుతున్న ప్రత్యేక తపాలాబిళ్ల.

నదీజలాల ట్రిబ్యూనల్స్ తీర్పుపై అప్పీలుకు వీలులేదు

రాజ్యసభలో కె.ఎల్. రావు ప్రకటన: ఒక న్యాయమూర్తి రాజీనామా ఇచ్చినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రల మధ్య కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాలపై ట్రిబ్యూనల్స్ ఇచ్చే తీర్పులకు అన్ని పార్టీలు బద్ధమై ఉండితీరవలసిందేనని, యీ తీర్పులపై సుప్రీంకోర్టు సహా ఏ కోర్టుకూ అప్పీలు చేసికొనే వీలు లేదనీ నేడు రాజ్యసభలో నీటి పారుదల, విద్యుత్ శాఖా మంత్రి డా॥ కె. ఎల్. రావు ప్రకటించారు.

ఈ రెండు ట్రిబ్యూనల్స్‌కోసం నియమించబడిన న్యాయమూర్తులలో ఒకరు రాజీనామా ఇచ్చారనీ, ఆయన స్థానంలో మరొకరిని నియమించవలసివున్నదని కూడా డాక్టర్ రావు వెల్లడించారు.

... పరిష్కారానికి ఏర్పాటయ్యే ట్రిబ్యూనల్స్ వంటివి కాదనీ, వీటికి అత్యంత ప్రాధాన్యత ఉన్నదనీ, వివాదానికి సంబంధించిన అన్ని పార్టీలు నీటి తీర్పుకు బద్ధమై ఉండాలనీ మంత్రి తెలిపారు.

(మిగతా 4 వ పేజీలో)

పెండ్లి పార్టీ విషాదాంతం

జబల్పూర్, ఏప్రిల్ 29 : బస్సులో ప్రయాణం చేస్తున్న పెండ్లికుమారుడు, ఆ పెండ్లి పార్టీకి చెందిన ఏడుగురు వ్యక్తులు మరణించారు. 30 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం ఇక్కడికి 60 మైళ్ళలో కట్నీ వద్ద జరిగింది.

బస్సులో మొత్తం 80 మంది పెండ్లి పెద్దలు ప్రయాణంచేస్తున్నారు. బస్సు బాగా చెడిపోయింది.

విజయవాడ కౌన్సిల్‌లో సమితికి 20 స్థానాలు, కాంగ్రెస్‌కు 17

ఎవరికీ ఖచ్చితమైన మెజారిటీ రాని స్థితి: ఇండిపెండెంట్లకు 7 సీట్లు

విజయవాడ, ఏప్రిల్ 29 :

విజయవాడ పురపాలక సంఘ ఎన్నికలలో కమ్యూనిస్టు వర్గాల కలయికతో ఏర్పాటయిన సమితికి 20 స్థానాలు, కాంగ్రెసుకు 17 స్థానాలు, స్వతంత్రులకు 7 స్థానాలు లభించాయి. స్వతంత్రులలో నలుగురు కాంగ్రెసు టిక్కెట్టుకు దరఖాస్తు చేసి టిక్కెట్లు లభించకపోవటంతో ఎదురు తిరిగి స్వతంత్రులుగా పోటీ చేశారు. ఒక మితవాద కమ్యూనిస్టునకు టిక్కెట్టు లభించకపోవటంతో స్వతంత్రులుగా పోటీ చేశారు.

ఇద్దరు ముస్లింలు కూడా యీ గెలిచిన స్వతంత్రులలో వున్నారు. ఈ ఇద్దరు ముస్లింలలో ఒకరు లాటరీలో గెలిచారు. డి. ఎం. కె. గాని, జనసంఘం, స్వతంత్రకుగాని ఒక్క స్థానం కూడా లభించలేదు.

ఎన్నికాధికారి యీ ఉదయం 8 గంటలకు

(మిగతా 3 వ పేజీలో)

రైలు ఢీ

గౌహతి, ఏప్రిల్ 29: బదర్‌పూర్—లుండింగ్ ప్యాసింజర్ రైలు నేటి సాయంకాలం నైలాంగిడిసా స్టేషన్‌వద్ద ఒక రైలు ఇంజన్‌తో ఢీ కొనడంతో ప్యాసింజర్ రైలులోని ఇద్దరు ఫైర్‌మన్‌లు మరణించారు. కొందరు ప్రయాణికులు, ప్రయాణకులు, రైల్వే రక్షణ సిబ్బంది గాయపడ్డారు. రైలుగార్డుకు ప్రథమ చికిత్స చేశారు.

తెలంగాణాకు మిగులు నిధుల సేకరణ సమస్య

భార్గవ సంఘం నివేదిక రాగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్చ: శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:

తెలంగాణా మిగులు నిధుల గురించి భార్గవసంఘం నివేదిక అందగానే, ఆ నిధులను సమకూర్చడానికి సంబంధించిన అంశాలపై కేంద్రం - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య సమాలోచనలు జరగగలవని దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. భార్గవ అధ్యక్షులుగా కేంద్రం నియమించిన ...

విచారించడానికి కేంద్ర పబ్లికు సర్వీసు కమిషన్ అధ్యక్షులు శ్రీ వాస్లు అధ్యక్షతను ఒక సలహా సంఘం హైదరాబాద్ వెళ్ళిందని, ...

రైలు పెట్టెకు నిప్పు

హైదరాబాద్, ఏప్రిల్ 29: ...


శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం

— అధికార ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 29

నెల్లూరు జిల్లాలోని 'శ్రీహరికోట'లో భారత దేశంలో రెండవ "రాకెట్ ప్రయోగ" స్థావరాన్ని యేర్పాటు చేయనున్నట్లు అధికార ప్రకటన వెలువడింది.

(2వ కాలం తరువాయి)



తెలంగాణాపై రాజ్యసభలో రభస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

శ్రీ తెలంగాణాలో యిటీవలి పరిణామాలపై ఒక సావధాన నోటీసు నేడు రాజ్యసభలో చర్చకు వచ్చినప్పుడు, కార్యవిధానానికి సంబంధించిన వివాదం, సభ్యులు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం సంభవించాయి.

సావధాన నోటీసు ప్రతిపాదించిన అందరు సభ్యులలో ఒకరైన శ్రీ భూపేష్ గుప్త ప్రసంగించడం ప్రారంభించగానే సభలో వాతావరణం ఉద్రిక్తంగామారిపోయింది. విషయం చాలా తీవ్రమైనదని, ప్రసంగించడానికి కొద్ది మందికే అనుమతి నివ్వడం గాక పూర్తి చర్చకు అవకాశ మివ్వాలని పెక్కుమంది సభ్యులు కోరారు.

తెలంగాణా పరిణామాలపై రెండు నుంచి రెండున్నర గంటల పాటు చర్చ జరగాలని శ్రీ ఎం. పి. భార్గవ (కాం) కోరారు.

హోంశాఖ మంత్రి శ్రీ చవాన్ అంతకు ముందు సావధాన నోటీసుపై ఒక ప్రకటన చేస్తూ, సమస్యను వివిధ కోణాలలో పరిశీలించ దానికి నియమించబడిన వివిధ సంఘాలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు.

శ్రీ భార్గవ విజ్ఞప్తిపై తీర్పు యివ్వాలని శ్రీ గుప్త తమ ప్రసంగం ముగించిన వెంటనే సభ్యులు సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరిని కోరారు.

శ్రీ గిరి తీర్పు యిస్తూ, పిమ్మట మరో రోజు తెలంగాణాపై రెండున్నర గంటల చర్చకు అనుమతి నివ్వగలమని చెప్పారు. ఒకే అంశంపై రెండు చర్చలను తాము అనుమతించజాలమని, అందువల్ల సావధాన నోటీసు ప్రసక్తి యింతటితో ముగించి వేయాలని ఆయన అన్నారు.


ఆయనే ... నిస్సహాయులమని అంటూ శ్రీ రాజనారాయణ్ కోరుతూవచ్చిన సభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ ఆల్వా ప్రకటన ఆపుచేసిందిగా ఈ దశలో శ్రీ రాజనారాయణను కోరారు.

శ్రీ రాజనారాయణ తమ ప్రసంగాన్ని కొనసాగించగా, (తాము శ్రీ భూపేష్ గుప్త మార్గాన్నే అనుసరిస్తున్నామని ఆయన అన్నారు.) సభ్యులు సావధాన నోటీసు 'అర్థాన్ని పాటించాలని, పెక్కుమంది సభ్యులు వివరణలు కోరడానికి వీలుగా తమ వ్యాఖ్యానాలను ప్రజలు, వివరణలను పరిమితంచేయా లని శ్రీమతి వయొలెట్ ఆల్వా కోరారు.

ఈదశలో శ్రీ లోకనాథమిశ్రా (స్వ) మాట్లాడుతూ, ఈ నిబంధనకు రెండే విధాలా యింపుపున్నవని. సభ్యులందరు నిబంధనను పాటించడంలేదనడం మంచిదికాదని అన్నారు.

దానితో శ్రీ గుప్తకు శ్రీయుతులు మిశ్రా దయాభాయి పటేల్ లకు మధ్య కోపోద్రిక్తంగా వాగ్వివాదం జరిగింది. అధ్యంతరాలు తెలిపినందుకు పెక్కుమంది సభ్యులు ఒకసారిలేవగా శ్రీమతి ఆల్వా ఆకస్మికంగా వాయిదావేసి, మధ్యాహ్నం భోజన విరామానంతరం చర్చ జరుగుతుందని ప్రకటించారు.

(యు. ఎన్. ఐ.)



ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఉద్యోగుల ఫిర్యాదుల పరిశీలనకు 27వ తేదీన హైదరాబాదు వచ్చిన కేంద్ర సలహాసంఘం అధ్యక్షులు శ్రీ దవ్వేలే (కూడా వెనుకనున్నవారు) రాష్ట్రప్రభుత్వం అదనపు కార్యదర్శి శ్రీ ఎస్. ఖాదర్.

ప్రత్యేక తెలంగాణాపై రాజీ ప్రసక్తి లేదు

శ్రీ నరోత్తమరెడ్డి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29 : రాష్ట్ర కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు, పార్లమెంటు కాంగ్రెసు మాజీ సభ్యుడు శ్రీ మాకల నరోత్తమరెడ్డి ప్రత్యేక తెలంగాణాను బలపరిచారు.

విద్యార్థులు ప్రారంభించిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోని గ్రామగ్రామానికి వ్యాపించిందని, అది ప్రస్తుతం ప్రజాఉద్యమంగా రూపొందిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అట్టి సూచనలు దానిని బలపరుస్తున్నారు ...

... కలిసి లక్ష్యసాధనకు కృషిచేయవలసిందిగా శ్రీ నరోత్తమరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇటీవలివరకు శ్రీ నరోత్తమరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆక్టింగ్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు కూడా.

విద్యార్థి నాయకుల విచారం

తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదాన్ని సమర్థించిన శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి ప్రకటనకు సమైక్య సంఘం కార్యదర్శి శ్రీ వి. కేశవరావు, న్యాయకళాశాల అధ్యక్షుడు ...

తెలంగాణాకు రక్షణలు

ప్రధాని చర్యలపట్ల శ్రీ చొక్కారావు విశ్వాసం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29 : తెలంగాణా ...

రాజీనామా అవసరంలేదు

శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : తెలంగాణా సమస్యపై తాను రాజీనామా చేయాలన్న కోర్కెను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి త్రోసిపుచ్చారు.

ఈ నిర్దిష్టమైన సమస్యపై తాను ఎందుకు రాజీనామా చేసి తిరిగి ఎన్నిక కారాదు అని గతరాత్రి అడిగిన ప్రశ్నకు శాసన సభ్యులు అధిక సంఖ్యాకులు తమను బలపరుస్తున్నారని రాష్ట్రంలో ఎన్నికైన సంస్థలు తమనూ ప్రత్యేక తెలంగాణా కోర్కెను వ్యతిరేకించడంతో బలపరుస్తున్నాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రశ్న వేయడం సులభం అని ఆయన ప్రెస్ క్లబ్ వారివిందు సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రశ్న అడిగిన వారికి చెప్పారు. ఎవరో ఏదో కోరినప్పుడల్లా రాజీనామా చేయడం మొదలు పెడితే, రాజీనామాలు చేస్తూ పోవడమే జరుగుతుంది. స్థానిక, రాష్ట్ర స్థాయిలలో నేను ఎన్నికలలో పోటీచేస్తున్నాను రాజీనామా వల్ల ప్రయోజనం సమకూరదు. ఇబ్బంది ఏమిటో తెలుసుకుని దానిని ఎలా పరిష్కరించాలో తెలుసుకోవాలి. కేవలం ఆందోళన ద్వారా, రాళ్లు రువ్వడం ద్వారా, ప్రభుత్వ ఆస్తులు తగుల బెట్టడం ద్వారా మీ కోర్కెను సాధించదలిస్తే మనం ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నామని నేను భావించను అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ముల్కీ నిబంధనలకు సంబంధించిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, స్థానిక ప్రజలకు 80 నుంచి 90 శాతం ప్రభుత్వోద్యోగాలు సమకూర్చాలన్న మహారాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు ఆయన విముఖతను వ్యక్తపరచారు. శాసనసభలో అధిక సంఖ్యాకులు ...

ఇరిగేషన్ ప్రాజెక్టులలో తెలంగాణాను నిర్లక్ష్యం చేయలేదు : కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29.

నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ లోని తెలంగాణాను నిర్లక్ష్యం చేయడం జరుగలేదని నీటిపారుదల విద్యుత్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోక్ సభలో పేర్కొన్నారు.

... శ్రీ కె. ఆర్. అమోస్ మంగళవారంనాడు హైకోర్టులో హాజరు పరచాలని నేడు ఆదేశించారు.

శ్రీ అమోస్ నిర్బంధాన్ని సవాలుచేస్తూ ఆయన తరఫున దాఖలు చేసుకొన్న హెబియస్ కార్పస్ పిటీషనుపై బెంచివారు పై విధమైన ఆదేశాలు యిచ్చారు.

ప్రకాశ్ నారాయణ్ సప్రూ ఆకస్మికమృతి

సర్వీసులకు సంబంధించిన కేంద్ర సంఘ సభ్యుడు: హైదరాబాద్ లో కన్నుమూత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఉద్యోగుల ఫిర్యాదులు వినడానికి వచ్చిన కేంద్ర సలహా సంఘం సభ్యుడు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ పి. ఎన్. సప్రూ నేటి తెల్లవారు ఝామున నాలుగు గంటలకు హైదరాబాద్ గవర్నమెంట్ లేక్ వ్యూ అతిథి గృహంలో మరణించారు.



... సప్రూ కుమారులు. వయస్సు 75 సంవత్సరాలు ...

శ్రీ ప్రకాశ్ నారాయణ్ సప్రూ 1894 డిసెంబర్ 11వ తేదీన ఢిల్లీలో జన్మించారు ...

ఉపముఖ్యమంత్రిగ తెలంగాణా వ్యక్తి

ఎవరికీ అయిష్టత లేదని ఢిల్లీలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

క్రిందటి సంవత్సరాలలో, దురుద్దేశం లేకపోయినా ఏవైనా లోపాలు జరిగివుంటే వాటిని సరిదిద్దడంగాను సాధ్యమయినంత తక్కువ కాలంలో ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడంలోను తెలంగాణా సమస్య పరిష్కారం యిమిడివున్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సన్నిక్కడ చెప్పారు.

భారత ప్రెస్ క్లబ్ వారు ఏర్పాటుచేసిన విందు సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా ఉద్యోగాల విషయంలో తెలంగాణా ప్రజల పట్టుదలవున్న హామీలకు శాసన రూపం యివ్వవలసివున్నదన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం చేసే సిఫారసులన్నింటినీ రాష్ట్రపతి ఉత్తరువు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించేలా, చేయాలనేవారు జరిగితే తన ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి రాజకీయంగా ...

రు 14 కోట్లకు వారసుడు

ఆగ్రా, ఏప్రిల్ 29: అమెరికాలో స్థిరనివాసం ఏర్పరచుకున్న భారతీయుడు ఒకరు చనిపోయాడు. ఆయనకు చెందిన ఆస్తి —భారత్ కరెన్సీలో లెక్కిస్తే రు. 14 కోట్ల ఆస్తి— ఉత్తర ప్రదేశ్ లఖింపూరు ఖేరీ జిల్లాలో ఒక క్షేత్రం పై వ్యవసాయం చేసుకుంటున్న ఒక రైతుకు వారసత్వంగా వచ్చింది. ...

1952లో ఆ వ్యక్తి భారత్ ను ...

మావో సెటుంగ్

చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం అధ్యక్షుడుగా ఎన్నిక

బియ్యం మిల్లుల మూసివేత

మే 20 వరకు నిర్ణయం వాయిదా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29 : ...

1963—64 నుండి ...

ఆంధ్ర రచయిత్రుల మహాసభలు

మే 2 నుంచి గుడివాడలో

విజయవాడ మునిసిపల్ ఎన్నికల ఫలితాలు

(1 వ పేజీ తరువాయి)

ప్రారంభించి ఫలితం ఉదయం 10.50 ... ప్రకటించారు ...

గెలిచిన కాంగ్రెసు అభ్యర్థులలో ప్రముఖులు శ్రీయుతులు సిద్దె పూర్ణచంద్రరావు, డా. శివశ్లె నరసింహారావు, డా. దమ్మాల పాటి రామారావు, శ్రీమతి పేరిన అప్పాయమ్మ, శ్రీమతి గద్దె మనోహరం, పోతిన చిన్న, దవాను సుబ్బారామయ్య, పసుపులేటి ప్రకాశరావు, మరకనపల్లి శివాముక్తి మొదలగువారు వున్నారు. ఇందులో 7గురు కౌన్సిలు రద్దు కావడానికి ముందు సభ్యులుగా వున్నారు.

గెలిచిన సమితి సభ్యులలో శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, గుజ్జారి వెల్లారావు, సేకు రాజు, సేటేటి రామారావు మొదలగువారున్నారు.

గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు శ్రీయుతులు సిరిపురపు కోటేశ్వరరావు, డా. బండ్యాల శంకర్, జనవా అప్పలస్వామి, కొరిసెట్టి హనుమయ్య, అబ్దుల్ రహామాన్, సేకు మస్తాన్ వున్నారు.

1 వ వార్డు

...

2 వ వార్డు

...

3 వ వార్డు

...

4 వ వార్డు

... 765 వోట్లలో నెగ్గారు. ... (కాంగ్రెసు) 773, ... (ఇం) 765

ఈ వార్డులో పోటీ చాలా తీవ్రంగా ఉంది. 9 వోట్ల మెజారిటీతో సమితి అభ్యర్థి గెలిచారు. మొత్తం 3624, పోలైనవి 2370 చెల్లనివి 54.

5 వ వార్డు

... (కాంగ్రెస్) 1337 వోట్లు వచ్చి నెగ్గారు.

... (సమితి) 1297

మొత్తం వోట్లు 3560. పోలైనవి 2654, చెల్లనివి 48.

6 వ వార్డు

... (సమితి) 1437 వోట్లు వచ్చి నెగ్గారు.

... (కాం) 1076 వోట్లు. మొత్తం వోట్లు 3488, పోలైనవి 2033, చెల్లనివి 27.

7 వ వార్డు

... (సమితి) 1135 వోట్లు వచ్చి నెగ్గారు. ... (కాంగ్రెస్) 666, ... (ఇం) 92. మొత్తం వోట్లు 3566. పోలైనవి 1920, చెల్లనివి 27.

8 వ వార్డు

...

9 వ వార్డు

...

10 వ వార్డు

...

11 వ వార్డు

...

12 వ వార్డు

...

13 వ వార్డు

...

14 వ వార్డు

...

15 వ వార్డులో లాటరీ

...

17 వ వార్డు

... (సమితి) 1083 వోట్లతో నెగ్గారు. ... (కాంగ్రెస్) 566, ... (ఇం) 200, ... (డి. ఎం. కె.) 43, ... (ఇం) 4, ... (ఇం) 17, మొత్తం 5676

17వ వార్డులో మొత్తం పోలైన వోట్లు 2082

చెల్లనివి:— 33

19 వ వార్డు

19వ వార్డు:— ... (కాం): 1331.

... (ఇండి) : 405.

... కోటేశ్వరరావు (సమితి): 756.

20 వ వార్డు

20వ వార్డు : డా. శివశ్లె నరసింహారావు (కాంగ్రెసు):— వోట్లు 912 (గెలుపు)

బండ్యాల హరనాద్ (స్వతంత్ర) వోట్లు 793

... సీతారామిరెడ్డి (సమితి) వోట్లు 284

... (సమితి):— 19

మొత్తం:— 3470

పోలైనవి:— 2038

చెల్లనివి:— 25

21 వ వార్డు

...

22 వ వార్డు

...

23 వ వార్డు

...

24 వ వార్డు

...

... (సమితి) : 1100 గెలిచారు.

... (కాం): 1050.

... (ఇం) 323.

25 వ వార్డు

25వ వార్డు : పసుపులేటి ప్రకాశరావు (కాంగ్రెసు) గెలుపు 1702

... సుబ్బారావు (సమితి) 833

మొత్తం వోట్లు:— 3905

పోలైనవి.— 2570

చెల్లనివి:— 35

26 వ వార్డు

బండ్యాల శంకర్ (ఇండి) గెల్చారు. 1223

... (కాం) 891

... (ఇండి) 143

27 వ వార్డు

27 వ వార్డు . ... (కాం) వోట్లు 987. ... సుదర్శనరావు (సమితి) వోట్లు 388. ప్రకాశచంద్ర ... వోట్లు 225. ... (ఇం) వోట్లు 377.

29 వ వార్డు

29వ వార్డు:—కాట్రగడ్డ రాజగోపాలరావు (సమితి) 1011.

... (ఇండి): 8.

... వెంకటేశ్వరరావు (కాం) 501.

... నాగేశ్వరరావు (ఇండి) : 283

... : 14

30 వ వార్డు

...

31 వ వార్డు

...

32 వ వార్డు

...

35 వ వార్డు

...

36 వ వార్డు

...

37 వ వార్డు

...

38 వ వార్డు

...

తెలంగాణా వేర్పాటు: కేంద్రం ఒప్పుకోదు

రాజ్యసభలో మంత్రి శుక్లా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలన్న కోర్కెను ఆమోదించే ఉద్దేశ్యం భారత ప్రభుత్వానికి లేదని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు రాజ్యసభలో విస్పష్టంగా ప్రకటించారు.

మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా ప్రభృతులు తెలంగాణాలో యిటీవల సంభవించిన పరిణామాలపై ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ తెలంగాణా ప్రాంతంవారి కోర్కెలను తీర్చడానికి యిటీవల ప్రకటించిన తెలంగాణా ప్రజలలో విశ్వాసం పూర్తిగా పునరుద్ధరించబడినదని శ్రీ చిట్నావాను (పార్లమెంటు...) తెలియ జేశారు. దానిపై ప్రతిపక్షాలవారు "లేదు! లేదు అని కేకలు వేశారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలన్న కోర్కె ...

... అంకెలు లేవన్నారు.

సావధాన తీర్మానంపై రెండు గంటల సేపు జరిగిన చర్చలో తీవ్రవాదోపవాదాలు చెలరేగాయి. తెలంగాణా సమస్యపై మంత్రి దగ్గరనుంచి వివరణ కోరడానికి తమ పార్టీకి అవకాశం లభించలేదని పేర్కొంటూ దానికు నిరసనగా అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. పి. చటర్జీ చర్చ చివరిలో సభనుంచి నిష్క్రమించారు.

—:o:—

తెలంగాణ ఉద్యమం: దౌర్జన్య ధోరణి

శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: ...

కాంగ్రెసు విధానాల అమలులో విభేదాలు

ఫరీదాబాద్ మహాసభలో పరిష్కారం కానిస్థితి:

...

జడ్చర్లవద్ద రైలు వంతెన దగ్ధం

తెలంగాణా ఆందోళనకారుల దుండగం

హైదరాబాద్, ఏప్రిల్ 29: ...



గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. వైశాఖ బ. త్రయోదశి 1969 సం. ఏప్రిల్ 30 బుధవారం తిథి : త్రయోదశి ప. 3.12. హస్త ప. 4.45 వర్జ్యం: రా 12.19 మొదలు 1.50 వరకు.

1969 సం. మే 1 గురువారం తిథి : చతుర్దశి ప 1.14, చిత్ర : ప. 3.29, వర్జ్యం : రా.8. 40 మొదలు 10.9 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం. వైశాఖ బ. త్రయోదశి
బుధవారం

డిగోల్ రాజీనామా

ఫ్రాన్సు దేశం అధ్యక్ష పదవికి జనరల్ డిగోల్ రాజీనామా ఇచ్చారు. ఇంతవరకు పదకొండు సంవత్సరాలు ఆయన ఫ్రాన్సు దేశాన్ని పరిపాలించారు. ఈ పదకొండు సంవత్సరాలలో ఆయన ఏలుబడిలో ఫ్రాన్సులోనే గాక, ప్రపంచంలో కూడా ఆయన విధానాల వలన ఎన్నో మార్పులు వచ్చాయి ముఖ్యంగా ఫ్రెంచ్ సామ్రాజ్యం అంతరించింది. అల్జీరియా మొదలైన రాజ్యాలకు స్వాతంత్ర్యం ఇవ్వడమేగాక, ఆఫ్రికాలో ఉన్న ఫ్రెంచి వలసలను, ఆసియాలో మిగిలి ఉన్న వానిని ఆయన వదులుకున్నారు. ఒక్క అల్జీరియా తప్ప, తక్కిన అన్ని చోట్ల ఈ పరివర్తనం ఎంతో శాంతియుతంగా జరిగిపోయింది. ఇక యూరప్‌లో ఆయన ఫ్రాన్సు అధ్యక్షుడుగా ఉన్న కాలంలో వచ్చిన భావపరివర్తనం ప్రపంచ రాజకీయాలలోనే విషయం అయిపోయింది. అందువల్ల ఫ్రాన్సులో జనరల్ డిగోల్ శకాన్ని తేలికగా చూచేవారు ఎవరైనా ఉంటే, వారు వారికే గాక, చరిత్రకు కూడా న్యాయం చెయ్యనివారు అయిపోతున్నారు.

జనరల్ డిగోల్ ఫ్రాన్సులో అధికారాన్ని స్వీకరించుముందు నడిచిన దేశం చరిత్ర లోకప్రసిద్ధమై పోయింది. ఏ ప్రభుత్వం ఏర్పడినా అది నిలకడగా నిలిచే ఎత్తు లేకపోయింది. కరుడు కట్టిన మితవాదులు, అత్యంత తీవ్రవాదులు చేతులు కలిపి ప్రభుత్వాలు పెట్టారు. ముక్కోణ ప్రభుత్వాల ఏర్పాటులో ఆ కాలంలో [illegible] కాని ఈ సమస్య పరిష్కారం కాలేదు. యూరప్‌లో ఫ్రెంచి వ్యాధిగ్రస్త కళేబరంలాగ తయారైపోయింది ఆ పరిస్థితిలో జనరల్ డిగోల్ ప్రజాస్వామ్యమైన మార్గంలో అధికారాన్ని చేపట్టి ఫ్రాన్సుకు స్వస్థతను, గౌరవాన్ని చేకూర్చి అగ్రరాజ్యాలలో ఆ దేశానికి విశిష్టతను చేకూర్చి పెట్టారు.

జనరల్ డిగోల్ సిద్ధాంతం ప్రపంచంలో అందరికీ నచ్చకపోవచ్చు ఆ మాటకువస్తే ఎవరి సిద్ధాంతం ప్రపంచంలో ఎవ్వరికి నచ్చుతున్నది గనుక, సిద్ధాంత ప్రాణులైన కమ్యూనిస్టు దేశాలవారే ఒకరిని ఒకరు "త్వం" అంటే "త్వం" అన్న పద్ధతిలో దుయ్యబట్టుకొంటున్నారు. ఇతర పద్ధతులైనా, ఆ పద్ధతి ఫ్రాన్సులో, [illegible] యూరప్ [illegible] ఫ్రాన్సు చెందిన వ్యవస్థలను [illegible] ఏర్పడిన [illegible] చూపించవచ్చు.

కాని "గాలిజం" లోను యథాతథంగా జనరల్ డిగోల్ లోను గమనించవలసింది, అర్థం చేసుకోవలసింది, ఆ సిద్ధాంతం లోను, ముఖ్యంగా ఆయనలో ఉన్న ప్రజాస్వామ్య ధర్మ కాముకత. జనరల్ డిగోల్ కొన్ని సిద్ధాంతాలలో, కొన్ని సంస్కరణ పద్ధతులలో విశ్వాసం కలిగి ఉన్నారు. వానిని ఆమోదిస్తే, ఫ్రాన్సుకు మేలు జరుగుతుందని [illegible]. ఫ్రెంచి పార్లమెంటులో ఆయనకు బలం ఉన్నది. గనుక ఆయన సంస్కరణలను జనవాక్యానికి పెట్టకుండానే వానిని ఆయన అమలు జరుపవచ్చు. కాని ఆయన అట్లా చేయకుండా "ఇవి నా సంస్కరణలు; అవి మీకు ఇష్టం అయితే అధికారంలో ఉండి వానిని అమలు జరుపుతాను; ఇష్టం లేకపోతే అధికారంనుంచి తొలగిపోతాను" అని చెప్పి వానిని ప్రజల ముందు ఉంచారు. ప్రజలు వానిని దాదాపు 52% శాతం బలంతో తిరస్కరించారు. జనరల్ డిగోల్ ఫ్రాన్సు అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు.

అధికారంలో ఉండటంకోసం తన మార్గాన్ని కూడా లెక్కచెయ్యక [illegible] సిద్ధాంత ప్రపంచాలను కట్టుకుంటూ ఉన్న దేశాలు ఇన్ని ఈ ప్రపంచంలో ఫ్రాన్సులో జరిగిన దానిని గూర్చి ఏమనాలి? మాస్కో రేడియో జనరల్ డిగోల్ రాజీనామాను గురించి ఏమో వ్యాఖ్యానించింది. ఆ రకం దేశాలలోని నాయకులు ఇట్లా జనవాక్యాన్ని తీసుకోగలరా? తీసుకుని, ఆ ప్రకారం ఇట్లా రాజీనామా ఇచ్చి పోగలరా? జనరల్ డిగోల్ ఈ సందర్భంలో ప్రదర్శించిన ప్రజాస్వామ్య ధర్మనిరతిని ప్రదర్శించగల వ్యక్తులు చరిత్రలోనే అట్టే మంది ఉండరు అధికారాన్ని చవిచూచి, దానిని చేజేతులా వదలుకోవడం అందరికీ చేతయ్యే పని కాదు. పైగా ఫ్రాన్సులో 100కి 52 లేక 53 మంది మాత్రమే జనరల్ డిగోల్ సంస్కరణలను తిరస్కరించారు. తక్కిన 47 శాతం ప్రజలు ఆమోదించారు. అందుచేత ఫ్రాన్సు ప్రజలు ఆయనను పూర్తిగా తిరస్కరించారని గాని, లేక ప్రతిపక్షాలకు పెద్ద బలాన్ని ఇచ్చారని గాని ఈ జనవాక్యాన్నిబట్టి నిర్ధారించడానికి కుదరదు. ముఖ్యంగా కమ్యూనిస్టులకు ఇది ఏదో పెద్ద విజయమని బాకాలు ఊదుకోవలసిన అవసరంకూడా ఇప్పుడు కనిపించడం లేదు. "గాలిజం"లోని పౌరుషాన్ని మాత్రమే ఫ్రెంచి ప్రజలు తిరస్కరించారు గాని అసలు "గాలిజం" ను తిరస్కరించలేదనడానికి యీ జనవాక్యమే గుర్తు. ఇప్పుడు ఆ "గాలిజం" మంచిదా చెడ్డదా అన్న చర్చ లేదు. అట్లా చేస్తే ప్రపంచంలో "ఏ ఇజం" మంచిది కాదు. కొన్ని "ఇజం"లు విపరీత విలయాలను చూచి ప్రపంచానికి అట్టి భావం కలగడంలో ఆశ్చర్యం లేదు.

మత సంస్థల నిధుల దుర్వినియోగం

గట్టి చర్యగైకొనాలని లోక్‌సభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : మతసంబంధమైన సంస్థల నిధులను రాజకీయ కార్యకలాపాలకు వినియోగించడాన్ని నిలిపివేసేందుకు గట్టి చర్య గైకొనాలని లోక్‌సభలో నేడు పెక్కుమంది సభ్యులు కోరారు.

రాజకీయ కార్యకలాపాలతోపాటు, గూఢచారి చర్యలకు, విదేశీ ద్రవ్యం ఉంచడానికి ఈ సంస్థలు వినియోగించబడుతున్నాయని శ్రీ హేమ్‌బారువా ఆరోపించారు.

న్యాయశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ సమాధానమిస్తూ, రాష్ట్రాల పరిశీలనార్థం పంపబడిన ప్రజా ధర్మసంస్థల బిల్లు ఈ సమస్యలకు పరిష్కారం సమకూర్చగలదని అన్నారు.

మత సంబంధమైన సంస్థల విషయాల పరిశీలనకు కొంతకాలం క్రిందట నియమింపబడిన సంఘం సిఫార్సులు బిల్లులో [illegible] పొందుపర్చబడగలదని ఆయన చెప్పారు.

కొన్ని రాష్ట్రాలు తమకు ఈ వ్యవహారం విషయానికి సంబంధించిన చట్టాలు కలవంటూ కేంద్రం చట్టం చేయడాన్ని వ్యతిరేకించాయని ఆయన అన్నారు.

శ్రీ బలరాజమధోక్ ఒక ప్రశ్న వేస్తూ, ప్రభుత్వం ఉద్దేశిస్తున్న చట్టం హిందూ ధర్మ సంస్థలకే వర్తిస్తుందా లేక అన్నింటికి వర్తిస్తుందా అని అడిగారు. [illegible] జమ్మూ, కాశ్మీర్, వాక్ఫు బోర్డు అధ్యక్షులుగా [illegible], దాని నిధులు రాజకీయ ప్రయోజనాలకు వినియోగించబడుతున్నవని ఆయన చెప్పారు.

న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ యూనిస్ సలీమ్ జవాబిస్తూ, బిల్లు, అన్ని మతాలకు వర్తిస్తుందని చెప్పారు. అయితే జమ్మూ కాశ్మీర్‌లోని సంస్థలతో కేంద్రానికి ప్రమేయం లేదని ఆయన అన్నారు.

ఆ తర్వాత పారిశ్రామికాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ మాటాడుతూ, జమ్మూ, కాశ్మీర్ వాక్ఫు నిర్వహణ గురించి తాము ముఖ్యమంత్రి శ్రీ సాదికుతో సంప్రతిస్తామని తెలియజేశారు.

(యు. ఎన్. ఐ.)

యథేచ్ఛగా రైలు ప్రయాణం చేసే టిక్కెట్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : గాంధి శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేశంలో [illegible]

ఆంధ్రప్రదేశ్ లో ఎరువుల ఫ్యాక్టరీ

[illegible]

ట్రిబ్యునల్ తీర్పుపై అప్పీలులేదు

[illegible]

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం

శ్రీ కొండా వెంకట రంగారెడ్డి

ఒక ప్రక్క ప్రత్యేక తెలంగాణావాదులు, మరొక ప్రక్క రక్షణలు అమలు పరచాలని కోరుతున్నవారు వచ్చి, [illegible] అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.

తెలంగాణ ప్రజలను, ప్రభుత్వం [illegible] ఈ ఉభయ వర్గాలవారు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. [illegible]

[illegible]

4) తెలంగాణ ప్రజలకేనా [illegible]

5) తెలంగాణ [illegible] రు. 18 లక్షల [illegible]

6) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత [illegible]

9) అనేక వాగ్దానాలు [illegible] గత 12 సంవత్సరాలుగా తెలంగాణాను పరిపాలించిన ఆంధ్రులు ఈ విషయాన్నే రుజువు చేశారు.

[illegible]

లేఖలు

ఎస్. ఎస్. ఎల్. సి. లెక్కల పేపరు

అయ్యా !

మొన్న జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. జనరల్ లెక్కల పేపరు చాలా కఠినముగా నున్నది. బోధనలో నాకు గల 20 సంవత్సరముల అనుభవములో, చెదురుగా కొన్ని ప్రశ్నపత్రములు కఠినముగా నున్నట్లు చూచితిని, ఇంత విపరీతముగా నున్న ప్రశ్న పత్రమును చూచుట యిదే ప్రథమము.

నేను సామాన్య విద్యార్థిని దృష్టిలోనుంచుకుని వ్రాయుచున్నాను. సామాన్య విద్యార్థి పార్టు 1 ప్రశ్న పత్రములోని యే ప్రశ్ననూ ప్రయత్నించి సాధించలేడు. గణిత శాస్త్రోపాధ్యాయులుగూడ (వివిధ సమస్యలతో ముడిపెట్టబడిన) యిట్టి ప్రశ్నలను పరీక్షలకు ఊహించలేరు. సరుసగా ప్రతి ప్రశ్ననూ చర్చించవచ్చును గని, ప్రస్తుతము అట్లు గాక ముచ్చటగా నున్న ఒక్క నాలుగవ ప్రశ్నను గూర్చి రెండు మాటలు వ్రాయుచున్నాను: ఆ ప్రశ్నలో "తొట్టె అడుగున మూయకుండ ఉండి పోయిన కన్నము వలన ఆ తొట్టె 15 నిముషములలో నయినను నింపబడ లేదు" అను విషయము గలదు. దాని అర్థము 15 నిముషములో నిండినదనియా ? ప్రశ్నలో నిండలేదనుచుండగా, నిండినది అనుకొనుట అవివేకము. లేక 15 నిముషములలో ఎంత తొట్టె నిండినది ? తొట్టె నిండుటకు ఎంత కాలము పట్టును ? లేక ఎప్పటికి నిండదు గావున యిచ్చిన కొలతలబట్టి ఖాళీ చేయు కన్నము $11\frac{1}{9}$ నిముషములలో ఖాళీ చేయునని జవాబు కోరుచున్నారా ? అట్లయిన $11\frac{1}{9}$ నిముషములలోపు ఎప్పుడైననూ ఖాళీ చేయవచ్చును గదా ! ఎప్పుడైననూ ఖాళీ చేయునట్లు వచ్చు జవాబు గణిత శాస్త్రమునకు తగునా ? తొట్టెకు అడుగున కన్నము గలదా ? లేక అడుగే లేదా ? ఎప్పటికైననూ నిండని ఆ తొట్టె ముందు విద్యార్థియు మరియూ ఉపాధ్యాయుడు కూర్చుండి ఏమి చేయవలెను ? కావున యిట్టి వింత ప్రశ్నను బాలబాలికల కిచ్చుట అన్యాయము

ఇంక వివిధ ప్రశ్నలలో, చక్రవడ్డీపై వడ్డీ పెట్టుట, గోడలకు గల గుమ్మములు, కిటికీలు (అలమారలు మాత్రము లేవు) [illegible] లభించు ఎత్తు, ఒక గొట్టము ఘనముతో మరొక ఘనము, గోళము ఘనముతో సమాంతర [illegible] పెరుగు నీటిమట్టము, [illegible] గాక పరిధి, కాంపొజిట్ లెక్కల విద్యార్థి [illegible] విడిగలేని, విడిగిన [illegible] చని కాలము దూరము, యిట్టి వివిధములైన తిరుగుళ్లతో చేర్చిన లెక్కలను సామాన్య జనరల్ లెక్కల విద్యార్థి కఠినము ప్రయత్నించలేడనుట యదార్థము.

కావున ఎస్. ఎస్. ఎల్. సి బోర్డువారు కనికరించి లెక్కను ప్రయత్నించి కొట్టివేసిన విద్యార్థిని గూడ దృష్టిలో నుంచుకుని మోడరేషను చేయుటకు ప్రార్థితుఁడ.

(పల్లెర్లమూడి) ఒక ప్రధానోపాధ్యాయుడు

• • •

ఎస్. ఎస్. ఎల్. సి. లెక్కల పేపరు

అయ్యా,

ఇటీవల స్కూలు ఫైనల్ పబ్లికు పరీక్షల ప్రశ్నాపత్రాలలో "జనరల్ లెక్కల" పత్రం విద్యార్థుల ప్రమాణాన్ని మించి యివ్వబడినది. పెక్కుమంది విద్యార్థులు ఈ సబ్జక్టులో తప్పిపోవడం ఖాయమని తెలుస్తున్నది. ఇదివరకెన్నడూ జనరల్ లెక్కలలో ఈ మాదిరి ప్రశ్నాపత్రం యింత క్లిష్టం ఏ పబ్లికు పరీక్షలో కూడా యిచ్చియుండలేదని, గణితోపాధ్యాయులే అంటున్నారు.

కాగా విద్యార్థుల సమాధాన పత్రాలను దిద్దడంలో ఉదారంగా సిలంధనలు నడలించి, పేపర్లను దిద్దు పరీక్షాధికారులు తగు మాదిరి "మోడరేషను" అమలు పరచి, విద్యార్థులకు న్యాయం కలుగజేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

(తేల్లాపోలు) గుంటక పుల్లారెడ్డి
సర్పంచ్
గ్రామ పంచాయితీ

కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా దౌర్జన్యాలలో పాల్గొన్నవారిపై చర్యలు

పి. సి. సి. అధ్యక్షుడు కాకాని హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 29

కాంగ్రెస్ ప్రాథమిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా దౌర్జన్య చర్యలలో పాల్గొనినవారిపై అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు హెచ్చరించినట్లు గట్టి క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరుగుతుంది అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ఇవాళ గాంధిభవనంలో [illegible]

[illegible]

దినఫలం

వారం— సాయంత్రం గం. 3.12 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. సాయంత్రం 4.45 వరకు నక్షత్రం మంచిది (ఆనంద యోగం మంచిది) తరువాత మంచిది కాదు. (కాలదండయోగం సామాన్యం.) మే 1 గురువారం— తిథి మంచిది కాదు. సాయంత్రం గం. 3.29 వరకు నక్షత్రం మంచిది కాదు. (చరయోగం మంచిది కాదు) తరువాత సామాన్యం (స్థిరయోగం సామాన్యం)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: ఏప్రిల్ 30— ఈ సంవత్సరం వృత్తి వ్యవహారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది. కాని మీరు కొన్ని అనుమానాస్పద వ్యవహారాల్లో చిక్కుకొనడంవలన ప్రమాదం గురి కాగలరు. ఇదివరకు మీ యెడల సందేహంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

30-4-1969 బుధవారం

శక సం. 1891 వైశాఖ మాసం— 10

కర్కాటకం

వ్యాపారంలో పోటీదారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. సాహసములో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వృత్తి వ్యవహారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. రావలసిన ఉన్న సమయానికే అందగలదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

కన్య

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయుగలరు. మిత్రుల సాంగత్యం లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. హస్తా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

కొన్ని వ్యవహారాల్లో అధికవ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. దైవ కార్యాలు నెరవేరతాయి. విశాఖా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

[illegible]

రైతులపై సంపద పన్ను

కొత్త ప్రతిపాదన ఫలితం

[illegible]

ఫ్రెంచి అధ్యక్షపదవికి పాంపిడో పోటీ

[illegible]

బర్మా కాందిశీకుల సంక్షేమ కృషి

విశాఖలో పునరావాస సౌకర్యాలు: ఉపాధుల కల్పన కృషి : 10½ లక్షల ఖర్చు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, ఏప్రిల్ 29: భారత ప్రభుత్వ పునరావాసశాఖ, విశాఖపట్టణంలో బర్మానుంచి వచ్చి జీవనోపాధి కొరకు స్థిరపడి పోయిన కాందిశీకులకు స్వాహసర్మాణ పథకాలకొరకు రూ. 10 స్వర లక్షలు మంజూరు చేసింది.

ప్రత్యేకంగా గృహ నిర్మాణ శాఖ ఒకటి ఏర్పాటు చేయకుండా విశాఖపట్టణ పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా మూడు ప్రదేశాలలో — గొల్లలపాలెం, కప్పరాడ, మర్రిపాలెం — శాశ్వత గృహాలు నిర్మాణం చేయడానికి ఈ డబ్బు అప్పగించారు.

బర్మానుంచి చాలా కాలంనుంచి తిరిగి వస్తున్న తెలుగు కాందిశీకులు ఒత్తిడి బాగా విశాఖపట్టణానికి తగిలింది. వీరందరిన్నా గత కొన్నాళ్లనుంచి శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలనుంచి బర్మాదేశం జీవనోపాధి కొరకు వలస వెళ్లిన వారి కుటుంబములకు చెందిన వారు.

ఈ రెండు జిల్లాలకూ సంబంధించిన వారూ, విశాఖజిల్లాలోనే పునరావాసము ఏర్పాటుచేసుకోదలచుకున్న కాందిశీకులు 31,800 మంది ప్రస్తుతము ఈ జిల్లాలో ఉన్నారు.

అన్ని విధాల విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలు తరుగు జిల్లాలు. పరిశ్రమలు ఇక్కడ అభివృద్ధి జరగడంవల్ల అన్ని జిల్లాలనుంచి ...

కాని ధనాభావము చేత పూర్తిగా శిక్షణ ఇచ్చే అవకాశములు ఇచ్చే పరిస్థితిలో లేవు.

1950 సంవత్సరము దాకా శ్రీకాకుళం విశాఖపట్టణంజిల్లాలు కలసి ఒక జిల్లాగనే ఉండేవి. 1945 నుంచి బర్మానుంచి కాందిశీకులు రావటం పరిపాటి అయింది. ఈ సమస్యను శ్రీకాకుళం కలెక్టర్గా డి.ఎల్.వి. శాస్త్రి, ఈ పునరావాస అవసరాలను ... విశాఖ జాయింట్ కలెక్టర్ శ్రీ బి.ఎస్. యుగంధర్, ఈ జిల్లాలోనూ, శ్రీకాకుళంజిల్లాలోనూ కాందిశీకులకు సుస్థిర పునరావాసము కల్పించేందుకు అవకాశములు పరిశీలించారు. ...

శ్రీకాకుళంలో ... శ్రీ శాస్త్రి ప్రయత్నిస్తున్నారు.

కాందిశీకులకు రెండు జిల్లాలూ ఆర్థిక ప్రతిపదికపై ఒకటే ఎందుకొని ఈ రెండు జిల్లాల కలెక్టర్లూ, ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలని ప్రయత్నిస్తున్నారు. ... పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్ సహకారము పూర్తిగా ఉంది.

...


వారపత్రిక దగ్ధం

జగన్నాయకపూర్‌లో అగ్నిప్రమాదం

కాకినాడ, ఏప్రిల్ 29: ...

అన్నవరం దేవస్థానం రాబడి

అన్నవరం, ఏప్రిల్ 29: అన్నవరం దేవస్థానం ... రు. 2,90,440-50 లు ... రు. 1,95,390-64లు ...



గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం చిలకలూరిపేటలో స్పెట్ల్ మిల్లు ప్రారంభోత్సవం చేశారు. ... కూడా చిత్రంలో ఉన్నారు.

నల్గొండ జిల్లాలో విద్యుదీకరణ

జిల్లాపరిషత్తుచే రు. 60 లక్షలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29: గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు 60 లక్షల రూపాయలు, తదితర అభివృద్ధి కార్యకలాపాలకు 40 లక్షలు వినియోగించాలని నల్గొండ జిల్లాపరిషత్ 25వ తేదిన తీర్మానించింది. నల్గొండజిల్లాకు కేటాయించిన కోటి రూపాయలలోను ఈ కేటాయింపు చేశారు.

ఒకటవ నెంబరు స్థాయీ సంఘంవారు ఈ మొత్తాలనుంచి సమితులవారీ కేటాయిస్తారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. అభివృద్ధి శాఖ కార్యకలాపాలను జిల్లా కలెక్టరు శ్రీ రమేష్‌గోపాల్ వివరించారు.

—:0:—

రాయలసీమకు రక్షణలు

ఉద్యమ నిర్వాహకుల సన్నాహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 29: ...

దోనపాడు పాఠశాల వార్షికోత్సవం

దోనపాడు, ఏప్రిల్ 29: ...

పర్ణశాల ఆలయం

విమానం తొలగింపుపై ఇంజనీరు నివేదిక

భద్రాచలం, ఏప్రిల్ 29: దేవాదాయ కమిషనర్ కార్యాలయం ... ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆస్థాన శిల్పి పర్ణశాల ఆలయాన్ని పరిశీలించారు. కటీపం భూకంపాలకు పర్ణశాల ఆలయం దెబ్బతిన్నది. అవసరమైన చర్య తీసుకోవడానికి వారు తమ నివేదికను ప్రభుత్వానికి కమిషనరుకు సమర్పించారు.

...

గుడివాడ మున్సిపల్ సమావేశంలో గలభా

గుడివాడ, ఏప్రిల్ 29: ...

సామూహిక పాఠశాల పథకం

గుంటూరు జిల్లాలో ప్రథమ ... త్సవం

...

తెలంగాణా పోటీకి కారణం

ప్రజాసమితి అధ్యక్షుని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ ఎ. మోహన్, ...

సంక్షేమ నిధి లాటరీ

ఏడేండ్ల బాలునికి ప్రథమ బహుమతి

హైదరాబాద్, ఏప్రిల్ 29: ...

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు: ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00

గురువారం, మే 1

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.35 భక్తిరంజని 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాటము 7.45 గానసుధ 7.55 సూక్తి ముక్తావళి.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పదయొంటిస్ 1.40 చిత్రగీతము.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 7.30 లలిత సంగీతం 8.00 మీరు కోరిన పాటలు 8.30 పరిచయ చిత్రం 8.45 నాటక గేయాలు 9.15 జయలక్ష్మి సంగీతం 10.00 పదయొంటిస్ 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

(కర్నూలు—333.3 మీ)

(విశాఖపట్నం—322.6 మీ)

ఉ:—5.55 నుండి రా:—10.35 వరకు.

(283 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సంగీత 7.00 పదయొంటిస్

మ:—2.00 తుమ్రి 2.20 తుమ్రి 2.30 కార్ణాటక సంగీత 2.50 సుగమ సంగీత

రా:—8.00 తుమ్రి 8.25 శాస్త్రీయ సంగీత 9.00 చిత్రగీతాలు 10.00 పదయొంటిస్ 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పొలం పనులు 7.15 సంగీత శిక్షణ (పిల్లలకు) 7.30 సంస్కృత పాటము 8.30 నాదస్వరం.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కాకుమాను పుష్పవతి 1.40 పసిడి పంటలు

సా:—5.30 నాదస్వరం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామలక్ష్మి 6.30 చిత్ర తరంగిణి 7.15 పంటసీమలు 7.45 లలిత సంగీతం 8.00 ఉభయ కుశలోపరి 8.25 గానసుధ 9.15 లలిత సంగీతం 10.00 కాకుమాను పుష్పవతి 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 7.00 వాద్య సంగీతం 7.30 పదయొంటిస్ 8.45 గీత మాలిక 9.15 జయలక్ష్మి సుందరరాజన్ (తమిళం) 9.45 నృత్యపటనం 10.00 టి. ఆర్. నాగేంద్రన్ 10.30 సిమ్ఫొనీ.

మ:—12.15 వాద్య సంగీతం 12.30 టి. ఆర్. నాగేంద్రన్ 1.00 జయలక్ష్మి సుందరరాజన్ 1.30 చిత్రగానం 1.40 వ్యాఖ్యానం

సా:— 6.15 కార్యక్రమ వివరణ 6.30 రూపకం (తమిళం) 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 తిరువేంగడం ... రామన్ 9.15 వాద్య సంగీతం 9.25 ... 9.30 డి. వి. వాసుదేవన్. 10.00 చిత్రగానం 11.00 జనగణమన

ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు

నెల్లూరులో నాలుగవ శ్రేణి వారికి పట్టాలు

నెల్లూరు, ఏప్రిల్ 29: నెల్లూరు పట్టణంలో నాలుగవ శ్రేణి ఉద్యోగులకు, ప్రభుత్వం డ్రైవర్లకు, తదితర ఉద్యోగులకు మొత్తం 240 మందికి నెల్లూరు తహసీల్దారు శ్రీ విశ్వనాథరావు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం పట్టాలను ప్రదానం చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్.ఆర్. శంకరన్ సభకు అధ్యక్షత వహించారు. నెల్లూరుజిల్లా రెవిన్యూ అధికారి పలువురు అధికారులు సభలో పాల్గొన్నారు.

నెల్లూరుజిల్లాలో పనిచేసిన గిరిజన ఉద్ధరణ పట్ల గుంటూరుజిల్లా కలెక్టరు ప్రశంస ... వెలిబుచ్చారు.

జిల్లా ఎన్.జి.ఓ. సంఘ అధ్యక్షుడు శ్రీ జె. శ్రీహరి స్వాగతం చెప్పారు. నాలుగవ శ్రేణి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ వి. బాలయ్య వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 101

ఈ క్రింద తెలియజేసిన పనులకు సీల్డు టెండర్లు ఈ క్రింది సంతకందారునిచే 17—5—69 తేది మ. 3 గంటల వరకు స్వీకరింపబడును.

వ. నెం.	పని వివరములు	సుమారు విలువ	ధరావతు
1.	విజయవాడ డివిజను నందలి చినగంజాం, చీరాల, బాపట్ల, తెనాలి స్టేషన్ల వద్ద పనులకుగాను ఇటుకలు రాతి కంకర, ఇసుక, సున్నము వంటి సామగ్రి సరఫరా చేయుట	రు. 1,05,500	రు. 2,638

టెండర్లు నిర్ణీత ఫారములలో దాఖలు చేయవలెను. ఈ ఫారముల ఖరీదుగాను రు. 10—00 (తిరిగిఇవ్వరాదు)లను లోగా తేది 15—5—69 వరకు చీఫ్ క్యాషియర్, సికింద్రాబాద్ లేక డివిజనల్ పేమాస్టరు, విజయవాడ లేక దక్షిణమధ్య రైల్వే మీద ఏ స్టేషను మాస్టరుకు గాని చెల్లించి, క్యాష్ రసీదును టెండరు ఫారముల కొరకు అభ్యర్థనకు జతపర్చి ఈ క్రింది సంతకందారుని కార్యాలయములో దాఖలుచేసి ఫారములు పొందవలెను.

పోస్టు ద్వారా టెండరు ఫారములు 12—5—69 తేది తర్వాత పంపబడవు.

ధరావత్తు డబ్బు చెల్లించుటకు ఆఖరు తేది 16—5—69

టెండర్లు 17—5—69 తేది మ. 3.30 గంటలకు తెరవబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,
(వర్క్సు) విజయవాడ.

PUB 37/69

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 102

ఈ క్రింద తెలియజేసిన పనులకు సీల్డు టెండర్లు తేది 14—5—69 మ. 3 గంటలవరకు ఈ క్రింది సంతకందారునిచే స్వీకరించబడును.

వ. నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావతు
1.	బెజవాడ—వాల్తేరు సెక్షను మీద నిడదవోలు— కొవ్వూరు స్టేషన్ల మధ్య కి. మీ. 556/8 నుండి 569/9 వరకు రైల్వే అప్ లైను పొడవునా 40 ఎం.ఎం సైజు గ్రనేటు రాతి కంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట	రు. 1,36,000	రు. 3,400
2.	బెజవాడ— వాల్తేరు సెక్షనుమీద రాజమండ్రి ద్వారపూడి స్టేషన్ల మధ్య కి. మీ. 577/12 నుండి 597/5 వరకు రైల్వే అప్ లైను పొడవునా 40 ఎం. ఎం. సైజు గ్రానైట్ రాతి కంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట	73,000	1,825
3.	బెజవాడ— వాల్తేరు సెక్షను మీద ద్వారపూడి టిక్కవోలు స్టేషన్లమధ్య కి.మీ.597/5నుండి 611/8 వరకు రైల్వే అప్ లైను పొడవునా 40 ఎం. ఎం. సైజు గ్రానైట్ రాతి కంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట	86,000	2,150
4.	బెజవాడ— వాల్తేరు సెక్షను మీద టిక్కవోలు సామర్లకోట స్టేషన్లమధ్య కి. మీ 611/8 నుంచి 622 వరకు రైల్వే అప్ లైను పొడవునా 40 ఎం. ఎం. సైజు గ్రానైటు రాతికంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట	43,000	1,075
5.	బెజవాడ— వాల్తేరు సెక్షను మీద పిఠాపురం గొల్లప్రోలు స్టేషన్ల మధ్య కి. మీ 640నుంచి 646 వరకు రైల్వే అప్ లైను పొడవునా 40 ఎం. ఎం. సైజు గ్రానైట్ రాతి కంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట. పిపి యార్డు వద్ద 25 సైజు ఎం. ఎం. సైజు గ్రానైట్ రాతికంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట	78,000	1,950
6	సామర్లకోట— కాకినాడ పోర్టు స్టేషన్ల మధ్య కి. మీ 0 నుంచి 15 వరకు లైను పొడవునా 50 ఎం. ఎం. సైజు గ్రానైటు రాతి కంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట	88,000	2,200
7	బెజవాడ— వాల్తేరు సెక్షను మీద రావికంపాడు యార్డు వద్దకు 40ఎం.ఎం. సైజు గ్రనైటు రాతికంకర సరఫరా చేసి కుప్పలు పేర్చుట, దానిని సామర్లకోట—మల్లవరం స్టేషన్లమధ్యవరుచుట	80,000	2,000
8	బెజవాడ—వాల్తేరు సెక్షనుమీద మల్లవరం— దుర్గాడ గేటుమధ్య కి.మీ. 652నుంచి 656 వరకు పొన్ను లైను రైలు ట్రాకు పొడవునా 40 ఎం.ఎం. సైజు గ్రనైట్ రాతి కంకరను సరఫరా చేసి కుప్పలు పేర్చుట	28,000	700

టెండర్లు నిర్ణీత ఫారములలో దాఖలు చేయవలెను. ఈ ఫారముల ఖరీదు క్రింద రు. ఒక్కొక్క పనికు రు. 10—00లను (తిరిగిఇవ్వరాదు) లోగా 12—5—69 వరకు చీఫ్ క్యాషియర్, సికింద్రాబాద్ లేదా డివిజనల్ పేమాస్టరు, విజయవాడ లేదా దక్షిణమధ్య రైల్వే మీది ఏ స్టేషనుమాస్టరుకైనను చెల్లించి క్యాష్ రసీదును టెండరు ఫారముల కొరకు అభ్యర్థనకు జతపర్చి ఈ క్రింది సంతకందారుని కార్యాలయమునందు దాఖలు చేసి టెండరు ఫారములను తీసుకొనవలెను.

టెండరు ఫారములు పోస్టు ద్వారా 9—5—69 తర్వాత పంపబడవు.

ధరావత్తు డబ్బు చెల్లించుటకు ఆఖరు తేది 13—5—69

టెండర్లు 14—5—69 తేది మ. 3.30 గంటలకు తెరవబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,
(వర్క్సు) విజయవాడ.

PUB 37/69

టోక్యోలో పోలీసులు విద్యార్థుల సంఘర్షణ

3 వందలమందికిగాయాలు 2.300మంది విద్యార్థుల అరెస్ట్: ఒకినావా స్వపరిపాలన ప్రతిపత్తి

టోక్యో, ఏప్రిల్ 29: ఒకినావాలో అమెరికా పాలన 17వ వార్షికోత్సవ సందర్భంగా నిన్న టోక్యోలో ... విద్యార్థులకు, పోలీసులకు మధ్య జరిగిన ... 2,300 మంది విద్యార్థులు అరెస్టయినారు.

ఒకినావాదినోత్సవ సందర్భంగా ప్రతిపక్షాలు కార్మిక సంఘాలు దేశమంతటా నిరసన ప్రదర్శనలు జరిపాయి.

... పోలీసులు, అమెరికా రాయబార కార్యాలయం, ప్రధాన మంత్రి నివాసాలపై జరిగిన దాడులను త్రిప్పికొట్టారు.

మొత్తం పది వేల మంది విద్యార్థులు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ...

... నగరంలోని ... 12 వేల మంది పోలీసులు ... జరిగింది.

రాజోలు, ఏప్రిల్ 19: ... 84 ఏళ్ల ... సిరికి 4 గురు కుమారులు 4గురు కుమార్తెలు. అనేకమంది మనుమలు మునిమనుమలు ఉన్నారు.

ఆధునిక పద్ధతి చేపల పెంపకం

పంచాయితీలకు ఎక్కువ రాబడి

రాజమండ్రి, ఏప్రిల్ 29: రాజమండ్రి ... గ్రామపంచాయితీలు చెరువులో ... చేపల పెంపకం ద్వారా ... అదనపు ఆదాయం ...

... రూ 10000 అదనపు ఆదాయం లభించారు.

... రూ 435 ... అదనంగా ఆదాయం లభించింది.

... 6 నెలలలో ... తెల్పారు.

... ఆధునిక శాస్త్రీయ పద్ధతుల ... సహాయపడుతున్నారు.

పంచాయితీలా— ... చేపల పరిశ్రమ చేపట్టితే అదనపు ఆదాయం ఆర్జించగలరని చెప్పారు.

డిగోల్ రాజీనామా పరిణామాలు

ప్రపంచ నాయకుల సమీక్ష: మరో ఆర్థిక సంక్షోభం రావచ్చునని అనుమానం

పారిస్ ఏప్రిల్ 29: ఫ్రెంచి అధ్యక్షపదవికి జనరల్ డిగాల్ రాజీనామా ఇచ్చినందువల్ల రాజకీయంగానూ, ద్రవ్య విపణిలోనూ ఎటువంటి పరిణామాలు సంభవించగలవు ఫలితాల ఏ పరిస్థితికి దారితీస్తాయి అని అమెరికా, తదితర ప్రపంచ దేశాల నాయకులు సమీక్షిస్తున్నారు.

డిగోల్ రాజీనామావల్ల ... ఆర్థిక సంక్షోభం ...

... అమెరికన్ ఉన్నతాధికార్లతో ... జరిపారు.

రాయ్‌జెంకిన్స్ అమెరికన్ అధికారులతో చర్చల నిమిత్తం నిన్న విమానంలో వాషింగ్టన్ వచ్చారు. డిగోల్ రాజీనామా ఫలితంగా ఫ్రాన్స్ లో రాజకీయ అస్థిరత ... పరిస్థితి తప్పలేదంగా ప్రపంచ దేశాల ...

... అమెరికన్ అధికార్లు అంటున్నారు. (స్వ. వి)

ఫ్రాంక్ విలువ పతనం

బంగారానికి తిరిగి గిరాకీ

పారిస్, ఏప్రిల్ 29: ... జనరల్ డిగోల్ రాజీనామా ... ఫ్రాంకు విలువ ...

... 4.9740 కి ...

...

ఐరోపా మార్కెట్ ...

... 124.820/920 ...

డిగోల్ ఓటమికి రెండు కారణాలు

పారిస్, ఏప్రిల్ 29: ఫ్రాన్సు చరిత్రలో నిన్న డిగోల్ శకం పరిసమాప్తి చెంది కొత్త శకం ప్రారంభమైంది.

జనరల్ డిగోల్ అధ్యక్షుడుగా సరిగ్గా 10 సంవత్సరాలు 10 నెల 28 రోజుల పాటు పరిపాలించారు. ఆ కాలంలో యూరప్ ఖండంలో ఫ్రాన్స్ ప్రభావాన్ని పునరుద్ధరించి పారిస్ నగరాన్ని మొత్తం యూరప్ ఖండానికి రాజధానిగా పరిగణింపబడే స్థితిని సాధించాడు.

ఇంతలో హఠాత్తుగా ఆయన అధ్యక్ష పదవి నుంచి నిష్క్రమించవలసిన విషాద సంఘటన సంభవించింది. నిజానికి ఈ రెఫరెండంలో ...

... డిగోల్ ఓటమికి ఇది కూడా కారణం ...

పూరీశంకరాచార్యపై కేసు: మే 3 న విచారణ సమాప్తి

సంజీవయ్య, జగ్‌జీవన్ రాంలను సాక్షులుగా తేనున్నట్లు ఫిర్యాది వెల్లడి

పాట్నా, ఏప్రిల్ 29: జగద్గురు పూరీ శంకరాచార్యపై కేసులో నిన్న ఒక జర్నలిస్ట్ ... మేజిస్ట్రేట్ ... కోర్టు స్వాధీనం చేసుకొన్నారు. ఈ పుస్తకంలో అస్పృశ్యతపై శ్రీ శంకరాచార్య వెలిబుచ్చిన అభిప్రాయాలు ఉన్నాయి.

ఈ కేసుపై మేజిస్ట్రేట్ తమ నివేదికను, మే 5వ తేదీ నాటికి పాట్నా ...

... చదవగానే, ఆ పుస్తకాన్ని ఎగ్జిబిట్‌గా కోర్టు స్వాధీనం చేసుకొంది.

తాము చట్టానికి బద్ధులమై వ్యవహరించే పౌరులమని, అస్పృశ్యతపై గల చట్టాన్ని తాము అతిక్రమించ దలచుకోలేదని, కాని చట్టంతో పాటు శాస్త్రాన్ని కూడా గౌరవించే హక్కు తమకు గలదని జగద్గురు ...

... కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యను కూడా కేసులో సాక్షులుగా తీసుకు రావడానికి వీలుగా విచారణను వాయిదావేయమని ఫిర్యాది తరపున కోరగా, విచారణను మే 3వ తేదీకి వాయిదా వేశారు. అయితే సాక్షులు ఆ రోజున రాకపోతే, ఆ రోజున విచారణను ముగించడం జరుగుతుందని మేజిస్ట్రేట్ స్పష్టం చేశారు.

మంత్రులపై పన్ను: ఆస్తుల విలువ అధికార్లచే హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: కేంద్రంలోని ... మంత్రుల ఆస్తులను పన్ను అధికారులు ఆయా సంవత్సరాలలో హెచ్చించారని నిన్న లోక్‌సభలో ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ వెల్లడించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి విషయంలో, 965-66 ... సంవత్సరంలో అధికారులు రు 20,801, 66-67లో రు 7500 హెచ్చించారు.

శ్రీ ఎస్. ఎ. అహ్మద్ ఆస్తి 62-63లో రు 2095 ...

శ్రీ ... ఆస్తిని 61-62లో రు 15,435. 62-63లో రు 1,08,719. 63-64లో రు 45,664. 64-65లో రు 42,382 హెచ్చించారు.

శ్రీ కె. కె. షా ఆస్తిని 62-63 లో రు 8125. 63-64లో రు 25,118. 64-65లో రు 70,835. 65-66లో రు 70,5088 ...

... రు 4,77417 ... 64-65 ... రు 3,69,54 ... 63-66 ... 3,18,121 ... 66-67 ... 6,874 ...

... రు 19,495 ... 66-67 ... 30,340 ...

... అధికారపూర్వక ... అవకాశం ఉన్నదన్నారు. ...

... శ్రీ మొరార్జీ అంగీకరించలేదు.

కైరో, ఏప్రిల్ 29: ...

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada ... Phone: Vijayawada 5667 & 6956.